
శంకరపట్నం: కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి ధర్మగుండంలో వినాయకుడి నిమజ్జనం


శంకరపట్నం: కొత్తగట్టులో వినాయకుడికి యువకులు, చిన్నారుల వీడ్కోలు


రామడుగు: వెదిరలో ఏకదంతా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జన వేడుకలు


వీణవంక: కొత్తపల్లిలో పూజలందుకుంటున్న గణనాథుడు

# వెళ్లిరావయ్యా.. బొజ్జ గణపయ్యా..

తొమ్మిది రోజులు ఘనమైన పూజలందుకున్న గణనాథుడు సోమవారం నిమజ్జనానికి తరలాడు. ఉదయం నుంచే మండపాల్లో పూజలు, తీర్థప్రసాదాల వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు, నిర్వాహకులు అలంకరించిన వాహనాల్లో గణపయ్యను ఉంచి వాడవాడన శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల కేరింతలు, యువత నృత్యాలు ఆకట్టుకున్నాయి. గణపతి బప్పా మోరియా.. జై బోలో గణేశ్ మహారాజ్‌కీ జై లాంటి నినాదాలతో హోరెత్తించారు. అనంతరం చెరువులు, కాలువలు, వాగుల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


జమ్మికుంట: చెరువులో గణేశుడి నిమజ్జనం


శంకరపట్నం: కేశవపట్నంలో నిమజ్జనానికి బయలుదేరిన విఘ్నేశ్వరుడు


చిగురుమామిడి: ఇందుర్తిలో నిమజ్జనానికి తరలుతున్న గణపతి


తిమ్మాపూర్‌లోని శ్రీహోమ్స్‌కాలనీలో గణనాథుడి శోభాయాత్రలో మహిళలు, చిన్నారులు


హుజూరాబాద్‌రూరల్: చెల్పూర్‌లో దయానా–ఆకాష్ అందించిన టీషర్టులతో యూత్ సభ్యులు


హుజూరాబాద్‌లో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు


గన్నేరువరం: ఖాసీంపేటలో లడ్డూతో బద్దం సంపత్‌రెడ్డి కుటుంబ సభ్యులు


మానకొండూరులో భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేసిన బయో టాయిలెట్



మానకొండూర్ చెరువులో నిమజ్జనం చేసేందుకు వినాయకుడితో వచ్చిన భక్తులు


జమ్మికుంట: నిమజ్జనం వేడుకలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

## క్లుప్తంగా

### నిధులు మంజూరు చేయాలి


వినతి పత్రం చదువుతున్న బండి సంజయ్

గన్నేరువరం: జంగపల్లి గ్రామంలో శ్రీసీతాలదేవి మడేలేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు సోమవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. అటికం రామచంద్రం, గుంటుక శంకర్, జంగపల్లి రజక సంఘం అధ్యక్షుడు సమ్మయ్య, ఉపాధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి నర్సయ్య, కోశాధికారి సురేశ్ పాల్గొన్నారు.

### కోరపల్లిలో వైద్యశిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ నిఖిత

జమ్మికుంట: కోరపల్లి గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండ లక్ష్మీనరసింహ ఆసుపత్రి సౌజన్యంతో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 165 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. డాక్టర్ నిఖిత, జన వికాస సంస్థ మేనేజర్ పబ్బు సులోచన, పీఆర్వో సుభాశ్, కోఆర్డినేటర్లు సుమలత, స్వామి, కార్యదర్శి రామారావు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

గంగాధర: గంగాధర పంచాయతీలో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తూ కొద్ది రోజుల క్రితం విద్యుదాఘాతానికి గురై చేయిని కోల్పోయిన ఎండీ షాహిద్‌పాషకు పలువురు దాతలు ఆర్థిక సాయమందించారు. బండారి వెంకటేశ్, పడాల రాము, గంగాధర గంగరాజు, ప్యాట సంతోష్, సునీల్, అనిల్ రూ.18వేలను మాజీ సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్ ద్వారా బాధితుడికి అందజేశారు.

### జమ్మికుంట రోడ్డులో లైట్ల ప్రారంభం

హుజూరాబాద్: జమ్మికుంట రోడ్డులో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు సోమవారం ఫ్లడ్ లైట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. రూ.1.50లక్షలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## రాజేశ్వర్‌రావుకు ఘన నివాళి


హుజూరాబాద్‌లో నివాళి అర్పిస్తున్న సతీశ్‌బాబు, రాజేశ్వర్‌రావు కుమారులు


హుజూరాబాద్‌రూరల్: నివాళి అర్పిస్తున్న కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అధ్యాపకులు

హుజూరాబాద్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ వొడితల రాజేశ్వర్‌రావు జయంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సైదాపూర్ క్రాస్ రోడ్‌లో గల రాజేశ్వర్‌రావు విగ్రహానికి ఆయన కుమారులు కిషన్‌రావు, శ్రీనివాసరావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీశ్‌బాబు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం వ్యవస్థాపక చైర్మన్ వొడితల రాజేశ్వర్‌రావు జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంద్రనీల్, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. డీన్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ యోగేశ్ వుండలీక్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి, ఎన్‌సీసీ ఇన్‌చార్జి డాక్టర్ రవీంద్రబాబు తదితరులున్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

గన్నేరువరం: కరీంనగర్‌లో జరగనున్న పాఠశాల సమాఖ్య జిల్లాస్థాయి క్రీడోత్సవాలకు గుండ్లపల్లిలోని జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 21 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చింతల లవీనా సోమవారం తెలిపారు. ఇటీవల జంగపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మండలస్థాయి పోటీల్లో రాణించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్–17 కబడ్డీలో ఇ.అక్షర, బి.లోహిత, బి.వైష్ణవి, అండర్–17 ఖోఖోలో కె.కీర్తి, జె.ప్రవీణ్య, డి.సాయిశరణ్య, ఐ.నందిని, సీహెచ్ అనుష్క, జి.శ్రావ్య, జి.సంజన, అండర్–17 వాలీబాల్‌లో శివరహిత, నవనీత, అండర్–17 అథ్లెటిక్స్ డిస్కస్‌త్రోలో పూర్ణిమ, లాంగ్ జంప్‌లో సాహితి, శివప్రియ, 200 మీటర్లలో శ్రావ్య, అండర్–14 వాలీబాల్‌లో కారుణ్య, అండర్–14 అథ్లెటిక్స్ 400 మీటర్లలో కారుణ్య, లాంగ్‌జంప్‌లో వర్షిని, 400 మీటర్లలో కీర్తన, షాట్‌పుట్‌లో రితిక ఎంపికయ్యారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ చింతల లవీనా, ఏటీపీ సునీత, శిరీష తదితరులు అభినందించారు.

## వైన్స్, బార్ షాపులకు సీల్

జమ్మికుంట: వినాయక నిమజ్జనం సందర్భంగా జమ్మికుంట ఎక్సైజ్ పరిధి సీఐ మాధవీలత ఆదేశాల మేరకు జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలోని మొత్తం 16 వైన్స్, పట్టణంలోని 3 బార్ షాపులకు సోమవారం ఉదయం అధికారులు సీల్ వేశారు. 24 గంటలపాటు ఆంక్షలు కొనసాగుతాయని తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. సిబ్బంది పాల్గొన్నారు.


బార్‌కు సీల్ వేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

## వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

| కాంప్లెక్స్ పేరు | ఖాళీల సంఖ్య | అద్దె రూ. |
|---|---|---|
| అమ్మవారి కాంప్లెక్స్ | 02 | 1,680 |
| భీమేశ్వర సదన్ ఏసీ | 18 | 1,344 |
| భీమేశ్వర సదన్ సూట్స్ | 02 | 1,680 |
| భీమేశ్వర గెస్ట్‌హౌస్ | 01 | 2,800 |
| నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ | 09 | 1,008 |
| నందీశ్వర నాన్‌ఏసీ | 12 | 560 |
| నందీశ్వర సూట్స్ | 03 | 2,800 |
| లక్ష్మీగణపతి కాంప్లెక్స్ | 14 | 448 |
| పార్వతీపురం స్పెషల్ | 02 | 672 |
| పార్వతీపురం సాధారణ | 03 | 336 |

– వేములవాడ

## భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ


శంకరపట్నం: కరీంపేటలో ముస్లింల ర్యాలీ

శంకరపట్నం: కరీంపేట గ్రామంలో సోమవారం మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ముస్లింలు ర్యాలీ తీశారు. అంతకుముందు మసీదులో సర్వమత ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఖాజాపాషా, అజీమోద్దీన్, సర్దార్, చాన్ద్‌పాషా, అప్సల్, జాకీర్, ఖాజా, జావీద్, సమేద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మరమ్మతు పనులు

శంకరపట్నం: గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది మరమ్మతు పనులు చేశారు. మొలంగూర్ ఖిలా వద్ద సోమవారం వీధి లైట్లు అమర్చారు. మండలంలోని పలు గ్రామాల్లో మంచినీటి పైపుల లీకేజీ మరమ్మతు పనులు కూలీలతో చేయించారు. పనులను ఎంపీడీవో కృష్ణప్రసాద్ పరిశీలించారు.


మొలంగూర్ ఖిలా వద్ద దీపాలు అమర్చుతున్న సిబ్బంది



హుజూరాబాద్‌రూరల్: రాంపూర్ నుంచి జూపాక గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుపై అనేకచోట్ల భారీ వర్షాలకు గుంతలు ఏర్పడ్డాయి. అధికారులు తాత్కాలిక చర్యలు మాత్రమే చేపడుతున్నారు. చీకట్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ దారి మధ్యలో ఉన్న కల్వర్టులు ఉన్నచోట సైడ్‌వాల్స్ లేకపోవడంతో.. ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యే అవకాశముంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు శాశ్వత పరిష్కారం చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
భూపతిరెడ్డి, ఆర్అండ్‌బీ డీఈఈ, సెల్ నం.: 9440818421

**వాట్సప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

## ఆకట్టుకున్న క్రీడాపోటీలు

వీణవంక: రామకృష్ణాపూర్ గ్రామంలో చిన్నారులకు నిర్వహించిన ఆటల పోటీలు ఆకట్టుకున్నాయి. జతిన్‌వర్మ, కృతికేశ్‌వర్మ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించగా.. 5–15 ఏళ్ల లోపు పిల్లలు పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం బహుమతులు అందజేశారు. బీఆర్ఎస్వీ నాయకుడు అప్పని హరీశ్‌వర్మ మాట్లాడుతూ.. క్రీడలు చిన్న పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండేందుకు దోహదపడతాయని అన్నారు.


బహుమతి అందజేస్తున్న అప్పని హరీశ్

### నేటి నుంచి స్వచ్ఛతా హీ సేవ

వీణవంక: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం ఈనెల 17 నుంచి వచ్చే నెల 1 వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీధర్ తెలిపారు. అక్టోబర్ 2న గ్రామసభలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. మంగళవారం స్వచ్ఛత ప్రతిజ్ఞ, మానవహారం వంటి కార్యక్రమాలుంటాయని అన్నారు.